TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 44 | గురువారం, ఆగస్టు 27, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 44 | 27-08-2026 (THURSDAY) | PAGES: 4 | RS : 5/-

**విలేకరులు కావలెను**

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రెండు తెలుగు రాష్ట్రాలలో అతితక్కువ సమయంలో గుర్తింపు, ప్రజాధరణ పొందిన ప్రింట్ - డిజిటల్ పత్రిక రంగంలో ముందుకు దూసుకువెళుతూ.. అందరినీ ఆకట్టుకున్న

'ఆదాబ్ సైబరాబాద్'

దిన పత్రిక.

1. జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
2. జిల్లా ఫోటో గ్రాఫర్స్
3. ఆర్. సీ ఇన్చార్జులు
4. మండల రిపోర్టర్స్
5. క్రైమ్ రిపోర్టర్స్

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును.

సంప్రదించాల్సిన నెంబర్
8686861338

### ఒలింపిక్స్‌లో తెలంగాణ సత్తా చాటేలా

## కొరియా స్పోర్ట్స్ వర్సిటీతో ఒప్పందం




**హైదరాబాద్ :** పల్లెలు, పట్టణాల నుంచి ఒలింపిక్ పోడియం వైపు ప్రయాణానికి తెలంగాణ సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. యంగ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీతో ఎంవోయూ చేసుకుంది. ఎంవోయూపై హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచంలోని అత్యున్నత క్రీడా ప్రతిభ సంస్థల్లో ఒకటైన కేఎన్ఎస్‌యూతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంవోయూ చేసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు.కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు 16 మంది ఉన్నారు : దక్షిణ కొరియా వెళ్లినప్పుడు కేఎన్ఎస్‌యూ బృందాన్ని కలిసి భాగస్వామ్యంపై చర్చించిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో ఎంవోయూ తెలంగాణ క్రీడా ప్రతిభకు అథ్లెటిక్ శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, అత్యున్నత స్థాయి విద్య విధానాలకు వారధిగా సీఎం అభివర్ణించారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా 31 పతకాలు సాధించగా అందులో కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు 16 మంది ఉన్నారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. కేఎన్ఎస్‌యూ విశిష్ట సంస్కృతి రాష్ట్రానికి తీసుకురావాలనుకుంటున్నామని తెలిపారు.యంగ్ ఇండియా, స్పోర్టింగ్ ఇండియా : తెలంగాణ రాష్ట్రంలో యువ అథ్లెట్లకు ప్రపంచ స్థాయి క్రీడా సామర్థ్యాలు నేర్చుకునే కొత్త అవకాశాలు సృష్టించేలా ఎంవోయూ చేసుకోవడంలో క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, అధికారులు కీలక పాత్ర పోషించారంటూ రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. మన దేశం 2036 ఒలింపిక్స్ వైపు చూస్తున్న సందర్భంలో కేవలం ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా, భారత్ గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను తయారు చేసేందుకు తెలంగాణ సిద్ధమవుతోందన్న సీఎం యంగ్ ఇండియా, స్పోర్టింగ్ ఇండియా అంటూ వ్యాఖ్యానించారు.

### నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ-

## మానవతాసాయం చేస్తామని హామీ



**న్యూ ఢిల్లీ :** మెరుపు వరదలతో అతలాకుతలమైన పొరుగు దేశం నేపాల్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని భారత ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇచ్చారు. వరద ప్రభావిత నేపాల్‌కు సాధ్యమైనంత మానవతాసాయం, సహాయక చర్యలను అందిస్తామని స్పష్టం చేశారు. నేపాల్ ప్రధాని బలెన్ షాతో ఫోన్‌లో మాట్లాడిన మోదీ, ఈ కష్టకాలంలో భారత ప్రజలు నేపాల్ సోదరసోదరీమణులకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. వరద బీభత్సంతో జరిగిన ప్రాణనష్టం పట్ల ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు.బుధవారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం 9 గంటల ప్రాంతంలో వచ్చిన ఈ ఆకస్మిక వరద వల్ల రసువా, ధాడింగ్ జిల్లాల్లోని నదీ పరీవాహక ప్రాంతాల్లో తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. మెరుపు వరదల్లో 384 మంది ప్రయాణికులు గల్లంతైనట్లు నేపాల్ టూరిజం బోర్డు వెల్లడించింది. వీరిలో 291 మంది విదేశీయులు కాగా, 93 మంది నేపాల్ పౌరులు ఉన్నారు. గల్లంతైన విదేశీయుల్లో అత్యధికంగా 105 మంది భారతీయ పర్యాటకులు, 37 మంది ఎన్నారైలు ఉన్నట్లు పేర్కొంది. వీరితో పాటు అమెరికా, బ్రిటన్, మలేసియా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్‌కు చెందిన పర్యాటకులు కూడా వరదల్లో చిక్కుకుపోయినట్లు గుర్తించారు. బాధితులు, పర్యాటకుల సమాచారం కోసం నేపాల్ టూరిజం బోర్డు ప్రత్యేక సహాయక నంబర్లను అందుబాటులోకి తెచ్చింది.

### భట్టి విక్రమార్కతో భేటీపై క్లారిటీ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి

## తనది స్వచ్ఛమైన కాంగ్రెస్ రక్తమని వ్యాఖ్య



**హైదరాబాద్ :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో జరిగిన భేటీపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. బుధవారం ప్రజాభవన్‌లో ఉపముఖ్య మంత్రిని కలిసిన ఆయన, కేవలం నియోజకవర్గ అభివృద్ధి, నిధుల కేటాయింపులపై చర్చించేందుకే ఈ భేటీ జరిగిందని వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రాజగోపాల్ రెడ్డి, తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న సీనియర్ నాయకుడినని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తాను తీవ్రంగా వ్యతిరేకించానని, 2018 ఎన్నికల్లో ఎంతోమంది సీనియర్లు ఓటమి పాలైనప్పటికీ మునుగోడు ప్రజలు తన వెంటే నిలిచారని ఆయన గుర్తుచేశారు. తన వ్యాఖ్యలు పార్టీ బలోపేతం కోసమే తప్ప, ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించేందుకు కాదని స్పష్టం చేశారు. "మాది స్వచ్ఛమైన కాంగ్రెస్ రక్తం. ఎన్నికల సమయంలో కొత్తగా వచ్చిన వారికి టికెట్లు కేటాయించారు. అయితే, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు.మంత్రి కొండా సురేఖకు సంబంధించిన వివాదంపై స్పందిస్తూ, ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పందించారని, క్రమశిక్షణ సంఘం కూడా సంబంధిత వ్యాఖ్యలపై పీసీసీకి నివేదిక సమర్పించిందని తెలిపారు. తనపై విమర్శలు చేసే వారు ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించిన ఆయన, తాను ఎల్లప్పుడూ పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటానని వెల్లడించారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే తమ ప్రధాన లక్ష్యమని రాజగోపాల్ రెడ్డి పునరుద్ఘాటించారు.

### భారీగా డిఫెన్స్ మద్యం బాటిళ్లు

## స్వాధీనం

**హైదరాబాద్, ఆగస్టు 26:** నగరంలోని తార్నాక ప్రాంతంలో నిర్వహించిన దాడుల్లో భారీగా డిఫెన్స్ మద్యం బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం స్వాధీన పరుచుకుంది. మొత్తం 67 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. వీటి విలువ రూ.2లక్షలు ఉంటుందని వివరించింది. తార్నాకలో ఓ వ్యక్తి డిఫెన్స్ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నట్లు.. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంకు సమాచారం అందింది.దీంతో ఆ ఇంటిపై బుధవారం దాడి చేసింది. ఈ నేపథ్యంలో ఆ ఇంటి యజమాని వద్ద తొలుత పది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. అనంతరం ఆ ఇంట్లో సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా మరో 57 బాటిళ్లను గుర్తించింది. వాటిని కూడా స్వాధీనం చేసుకుంది.పట్టుబడిన బాటిళ్లు కర్ణాటక, హర్యానా రాష్ట్రాలకు చెందినవని స్పష్టం చేసింది. ఈ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న వ్యక్తి.. మాజీ సైనికుడి కుమారుడు ఆర్. మాధవన్‌గా గుర్తించామని పట్టుబడిన బాటిళ్లు కర్ణాటక, హర్యానా రాష్ట్రాలకు చెందినవని స్పష్టం చేసింది. ఈ మద్యం ఎర్రొంది. అతడిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అప్పగించామని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం వివరించింది.

### జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

## ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలు



**అమరావతి:** రాష్ట్రంలో 2027 జనవరి 1 నుంచి "సంజీవని" ప్రాజెక్టును అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. కుప్పం, చిత్తూరులో వచ్చిన ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలను విస్తరించేందుకు 90 రోజుల కార్యాచరణను అధికారులు సిద్ధం చేశారు. ఆరోగ్య డేటా భద్రత, డిజిటల్ హెల్త్ రికార్డులు, ప్రజలకు నేరుగా హెల్త్ అప్డేట్స్ అందించే వ్యవస్థతో ఏపీని వైద్య రంగంలో ఆదర్శంగా నిలపాలని అధికారులకు సీఎం సూచించారు.సంజీవని పథకం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును విస్తరించేందుకు అధికారులు 90 రోజుల ప్రణాళికను సీఎంకు వివరించారు. ఇందులో బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, వైద్య సిబ్బందికి శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో అనుసంధానం వంటి అంశాలను చేర్చారు. మొత్తం 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి ఈ పథకం అమలుపై శిక్షణ ఇవ్వనున్నారు. వైద్య సేవలను ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ విధానంలో అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థ: చికిత్సతో పాటు ప్రజల ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానంలో ఆరోగ్యకరమైన మార్పులు తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. హోమియోపతి, ఆయుర్వేదం, యోగా, ప్రాణాయామంతో పాటు ఆధునిక వైద్య విజ్ఞానాన్ని సమన్వయం చేయాలని ఆదేశించారు. ఏఐ డాక్టర్ సేవలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థను అభివృద్ధి చేయాలన్నారు. వైద్య డేటా భద్రత, గోప్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమగ్ర డ్యాష్‌బోర్డును రూపొందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు.కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ: ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యంతో పాటు వివిధ ఔట్‌సోర్సింగ్ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. సమర్థవంతంగా సేవలు అందించని ఔట్‌సోర్సింగ్ సంస్థలను తొలగించే విధానం రూపొందించాలన్నారు. ప్రజల్లో వైద్య వ్యవస్థపై విశ్వాసం పెరిగేలా సేవలు ఉండాలని మొబైళ్లకు నేరుగా ఆరోగ్య సంబంధిత సమాచారం చేరేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని ఆదేశించారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని ప్రాజెక్టు అమలు వల్ల వచ్చిన ఫలితాలను సమీక్షలో అధికారులు వివరించారు. చిత్తూరులో హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం నియంత్రణలోకి రాగా, డయాబెటిస్ కేసుల్లో 16 శాతం తీవ్రత తగ్గినట్టు

### హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను


## రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసింది




**హైదరాబాద్, ఆగస్టు26 :** కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ నేతలతో హరీశ్‌రావు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై గులాబీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటూ భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22-ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు. లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమీషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో.. ఎప్పుడు 22-ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22-ఏలో చేర్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. చుట్టూ తిప్పుతూ 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

### మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో

## మాకు సంబంధం లేదు



**హైదరాబాద్, ఆగస్టు 26:** తాము కాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లో వీడేది లేదని కాంగ్రెస్? నేత, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి స్పష్టం చేశారు. తమ కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌లతో కొండా మురళి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమావేశం అయ్యారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకపై తమకు విశ్వాసం ఉందన్న కొండా మురళి కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడనని కొండా మురళి తెలిపారు.సుస్మిత ప్లాన్-బి ఏమిటో తెలియదు : ప్రజా భవన్?లో జరిగిన భేటీలో కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించలేదని తెలిపారు. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని, ఆమె ప్లాన్-ఎ ప్రకారం వ్యాఖ్యలు చేసిందని, ప్లాన్-బి ఏమిటో తనకు తెలియదన్నారు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారని, నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారని గుర్తు చేశారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడనని వెల్లడించారు."ఇవాళ్టికి వరంగల్ కూడా పోలేదు. కాంగ్రెస్?ను వీడేది లేదు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే నాకు అభిమానం. సుస్మిత నా బిడ్డ. నాకు ఉన్నది ఒక్కతే బిడ్డ. భట్టితో యోగ క్షేమాలు మాట్లాడుకున్నాం. వివాదానికి నాకు సంబంధం లేదు. వివాదం నా బిడ్డది. వివాదంపై నేను మాట్లాడను. నా బిడ్డ ప్లాన్ ఏ లో మాట్లాడింది. ప్లాన్ బి లో ఏముంది అనేది నాకు తెలియదు.

### ధరణితోనే అనేక భూ సమస్యలు..

## గత ప్రభుత్వంపై వీహెచ్ ఫైర్



**హైదరాబాద్, ఆగస్టు 26:** గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రభుత్వ సలహాదారుడు వి.హనుమంతరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. (బుధవారం) గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌ను కట్టి ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి అవకాశాలు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా మార్చారని తెలిపారు. గాంధీభవన్ కూడా ప్రజల సమస్యల పరిష్కార వేదిక అయ్యేలా ముఖాముఖీ కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ముఖాముఖి కార్యక్రమంలో.. భూములకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా తన దృష్టికి వచ్చినట్లు వీహెచ్ తెలిపారు. పటేల్ పట్వారి విధానం వల్ల భూ సమస్యలు తక్కువగా ఉండేవన్నారు. గత ప్రభుత్వం.. ధరణితో పాటు అనేక సమస్యలు తీసుకొచ్చిందని వ్యాఖ్యానించారు. నాడు ఇందిరా గాంధీ పంచిన భూములను మళ్లీ భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో తప్పిదాలు జరుగుతున్నాయని.. రెవెన్యూ శాఖ మంత్రి పటిష్ట చర్యలు తీసుకోవాలని వి.హనుమంతరావు సూచించారు.

## ఆకృతి కన్స్ట్రక్షన్‌పై పోలీస్ కేసు నమోదు



ఆదాబ్ సైబరాబాద్, బాచుపల్లి: బాచుపల్లి సర్వే నంబర్ 454లోని ప్రభుత్వ భూమిని రోడ్డుకు వినియోగించుకున్న వ్యవహారంలో ఆకృతి కన్స్ట్రక్షన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 24న బాచుపల్లి పోలీసులు క్రైమ్ నంబర్ 777/2026గా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఆకుల సతీష్ తెలిపారు.ప్రభుత్వ భూమిని ఆక్రమించి అప్రోచ్ రోడ్డుగా వినియోగిస్తున్న అంశంపై తాము చేస్తున్న పోరాటానికి కేసు నమోదు నిదర్శనమని ఆకుల సతీష్ పేర్కొన్నారు. గతంలో ఈ వ్యవహారంపై ప్రశ్నించిన వారిపై నమోదు చేసిన కేసులకు తాజా పరిణామం చెంపదెబ్బ లాంటిదని వ్యాఖ్యానించారు.సర్వే నంబర్ 454లోని ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేసి, ఆక్రమణకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అప్రోచ్ రోడ్డుకు సంబంధించిన అనుమతులు, నిర్మాణ అనుమతులపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## మిలాద్-ఉన్-నబి శాంతి, సోదరభావానికి ప్రతీక: మహేష్‌కుమార్ గౌడ్



ఆదాబ్ సైబరాబాద్, నిజామాబాద్: నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రోడ్‌లో జూబ్లీ హోటల్ వద్ద నిర్వహించిన మిలాద్–ఉన్–నబి కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి, సోదరభావం, మానవతా విలువలు సమాజానికి ఆదర్శమని అన్నారు. ఆయన బోధించిన విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో, సోదరభావంతో జీవించాలని ఆకాంక్షించారు. మత సామరస్యం, పరస్పర గౌరవం, ఐక్యతను మరింత బలోపేతం చేయడం ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేయవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, డీసీసీ అధ్యక్షుడు నగేష్‌రెడ్డి, రామకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్లు, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 14 మంది నవజాత శిశువులు మృతి





- ఇస్లామాబాద్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం
- ఏసీ కంప్రెసర్ పేలడంతో మంటలు
- ఒక్క శిశువును మాత్రమే రక్షించిన సిబ్బంది

ఆదాబ్ సైబరాబాద్, ఇస్లామాబాద్ : పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లోని పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో బుధవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆసుపత్రిలోని స్త్రీ, ప్రసూతి విభాగంలోని నవజాత శిశువుల వార్డులో సంభవించిన ఈ ప్రమాదంలో కనీసం 14 మంది శిశువులు మృతి చెందారు. అధికారిక వర్గాలు 14 మంది మృతి చెందినట్లు వెల్లడించగా, స్థానిక మీడియా వర్గాలు మృతుల సంఖ్య 15గా పేర్కొన్నాయి.ఉదయం సుమారు 7 గంటల సమయంలో మూడో అంతస్తులోని తల్లి, శిశు ఆరోగ్య విభాగంలో మంటలు చెలరేగాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం వార్డులోని ఎయిర్ కండిషనర్ కంప్రెసర్ పేలడంతో మంటలు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. వార్డులో ఆక్సిజన్ వినియోగం అధికంగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించినట్లు పాకిస్థాన్ ఆరోగ్య మంత్రి తెలిపారు.ప్రమాదం జరిగిన సమయంలో నవజాత శిశువుల వార్డులో 15 నుంచి 16 మంది శిశువులు చికిత్స పొందుతున్నట్లు వివిధ అధికారిక వర్గాలు తెలిపాయి. వారిలో ఒక్క శిశువును మాత్రమే సిబ్బంది సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారు. మిగిలిన శిశువులు మంటలు, పొగ కారణంగా ప్రాణాలు కోల్పోయారు.అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర బృందాలు ఆసుపత్రికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. ప్రమాదానికి కారణాలు, ఆసుపత్రిలోని అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సమయంలో రక్షణ చర్యలపై విచారణ చేపట్టనున్నారు.

ఈ విషాద ఘటనపై యునిసెఫ్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రతి నవజాత శిశువుకు సురక్షితమైన ప్రారంభ జీవితం అందాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఆరోగ్య కేంద్రాల్లో అగ్ని ప్రమాదాల నివారణ, భద్రతా ప్రమాణాలను తక్షణమే సమీక్షించి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చింది.

# మేడ్చల్ జిల్లా.. కీసర...

- ప్రజల సంతోషమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం
- నెరవేరిన సొంతింటి కల, ప్రజా ప్రభుత్వానికి శతకోటి వందనాలు : లబ్ధిదారులు
- యాద్గర్‌పల్లిలో ఘనంగా గృహప్రవేశ వేడుకలు
- కీసర డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామిడి స్వప్న విజయ్ రెడ్డి.





ఆదాబ్ సైబరాబాద్ , కీసర : కీసర డివిజన్ పరిధిలోని యాద్గర్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కీసర డివిజన్ వన్ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రజా ప్రభుత్వం అందించిన నూతన గృహంలోకి అడుగుపెట్టిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వప్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రభుత్వం లో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలనదే లక్ష్యం అన్నారు. గూడులేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇంటితో వారి కల ప్రజా ప్రభుత్వం లోనే సాధ్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజా ప్రభుత్వానికి అండగా ఉంటారని పేర్కొన్నారు.సొంతింటి కల నెరవేరిన సందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమ కుటుంబానికి ఇల్లు కల్పించడంలో సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బోయిని సరళ, దర్శన్ కుటుంబాలకు పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామిడి విజయ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తాటాకం లక్ష్మణ్ శర్మ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 1976 నుండి 2026 వంకు 50 ఏళ్లుగా ఆదివాసుల రిజర్వేషన్లలను దోసుకుంటున్న లంబాడీలు

- మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల సాక్షిగా యుద్ధం మొదలు అయింది
- సెప్టెంబర్ 7న ఏటూరు నాగారం ఐటీడీఏ కేసీఆర్ కేంద్రంలో ఆదివాసీ మార్చ్ కి వేలాదిగా కదిలి రండి పోస్టర్ కరపత్రం ఆవిష్కరణ
- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులు పొడెం బాబు







ఆదాబ్ సైబరాబాద్,ములుగు:ములుగు జిల్లాలోని ఆదివాసీ పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్త ఐటీడీఏ కేంద్రాలలో బారి "ఆదివాసి మార్చ్" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేయాలని నేడు కర పత్రం పోస్టర్ ఆవిష్కరణ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం మేడారంలో చేయటం జరిగింది. సెప్టెంబర్ – 7 ఏటూరు నాగారం సెప్టెంబర్ – 16 ఉట్నూర్ సెప్టెంబర్ – 21 భద్రాచలం సెప్టెంబర్ – 28 మన్ననూరులలో అధివాసి మార్చ్ ల నిర్వహణ చేయనున్నట్లు తుడుందెబ్బ తెలిపింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులు పొడెం బాబు రాష్ట్ర కార్యదర్శి కోరగట్ల లక్ష్మన్ -సాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్ లు ముఖ్య అధితులుగా హాజరయినారు అనంతరం డా.అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదివాసీల మనుగడ దిన దిన గండంగా మారింది అని ఎన్ని ర్యాలీలు బహిరంగ సభలు నిర్వహణ చేసి ఆదివాసీల సమస్యలను విన్నవించినా కానీ రాష్ట్ర ప్రభుత్వం దున్న పోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తుంది అన్నారు అందుకే పోరాటాలు ఉధృతం చేయటం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమాల కు పిలుపు ఇచ్చాం అన్నారు 1976 నుండి 2026 వరకు 50 ఏళ్లుగా ఆదివాసీల రిజర్వేషన్ లను దోచుకుంటున్న లంబాడిలను ఎస్టీల నుండి తొలగించటం కోసం ప్రత్యేక కమిషన్ ను నియమించాలని "5"వ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలలో 29 శాఖల జీవోలను ట్రైబల్ అడ్వసరి కమిటీ తీర్మానం ద్వారా ప్రత్యేక చట్టం చేయాలని, ఐటీడీఏ ద్వారనే ఉద్యోగ బర్తీ ప్రక్రియ ప్రమోషన్ లు బదిలీలు చేయాలనీ కానిస్టేబుల్ ఉద్యోగాలలో 75 శాతం వాట ఏజెన్సీ ఋజా ఏర్పాటు, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి గిరి వికాస్ బోర్లు దింపాలనీ గోదావరి నది పై కట్టిన ప్రాజెక్ట్ లలో తుపాకులగూడెం దేవాదుల కాళేశ్వరం నుండి ఆదివాసీ ప్రాంత రైతులకు సాగు నీరు ఇవ్వాలని ద్రీూా,ఖ్రూా,ద్రీూా సింగరేణిలలో అధివాసిల వాట మరియు ఉద్యోగాల వాట, డి సీల్టింగ్ పేరిట నిబంధనల కు విరుద్ధంగా అక్రమ ఇసుక త్రవ్వకం తదితర డిమాండ్ లతో ఈమార్చ్ నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం కోటేశ్వరరావు మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ మేడారం అధ్యక్షులు గడిగ సునీల్ తదితరులు పాల్గొన్నారుపాయం కోటేశ్వరరావు

జిల్లా ప్రధాన కార్యదర్శి తుడుం దెబ్బ ములుగు జిల్లా

## తాడ్వాయి మార్కెట్ యార్డ్ కు రూ. 83 లక్షలతో పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన

- వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క



ఆదాబ్ సైబరాబాద్,ములుగు:ములుగు జిల్లాలోని తాడ్వాయి మండల కేంద్రంలోనీ ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి అధ్యక్షతన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మండల కేంద్రంలోనీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు వివిధ పనుల శంకుస్థాపన పనులకు రూ. 83 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గానికి వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు మార్కెట్ యార్డ్ లకు 3 కోట్ల రూపాయలు మంజూరు చేయగా అందులో భాగంగానే తాడ్వాయి మండలానికి 83 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు . వ్యవసాయ రంగానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది అని అన్నారు. రైతులకు ఏకకాలంలోనే 2 లక్షల రుణ మాఫీ చేసింది ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు , త్వరలోనే మండలంలో మరొక యార్డును మంజూరు చేస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంకిడి నరసింహ స్వామి , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సారంగపాణి , కమిటీ బృందం , మాజీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంత రెడ్డి , జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ దొర , సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గద్దం నాగ భూషణం , సర్పంచులు మొగుళ్ళపల్లి రవీందర్ , కోర్నబెల్లి సావిత్రి , యాప కళా – మోహన్ రావు , మల్లూరు లక్ష్మీ నరసింహ ఆలయ డైరెక్టర్ పల్నాటి సత్యం , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తి రామస్వామి , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్ , జిల్లా నాయకులు తాండాల శ్రీను , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొంది సరిత , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్ కుమార్ , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భూషబోయిన రవి కుమార్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు చిరంజీవి , ఆత్మ డైరెక్టర్ మ్రి నరేష్ , వార్డ్ మెంబర్ సభ్యులు బొల్లు నాగేంద్ర కుమార్ , మండల నాయకులు ఆలం సాంబశివరావు , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్ , ఊరట్టం ఉప సర్పంచ్ కాక రంజిత్ , పులి నర్సయ్య గౌడ్ , వంగరి సదానందం , ఓర్సు రామారావు , ఆలేటి జైపాల్ రెడ్డి , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , సిద్ధబోయిన రానా రమేష్ , పాలకుర్తి మధు , మడకం శోభన్ , ఖలీల్ , సింగిల్ విండో డైరెక్టర్లు రంగారబోయిన జగదీష్ , కాయితి లింగాచారి , యానాల సిద్ధి రెడ్డి , బండారి చంద్రయ్య , మహిళా నాయకురాలు ముంద్రాతి రాజశ్రీ , నాగమణి , మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ , యూత్ కాంగ్రెస్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు

## మదర్ థెరిసా జయంతి వేడుకలు.. ఐదుగురికి 'సేవారత్న'



ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్: మాదాపూర్‌లోని స్వాతి హైస్కూల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.కార్యక్రమానికి హెచ్‌సీయూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా, రాగం మల్లికార్జున యాదవ్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మదర్ థెరిసా తన జీవితాన్ని పేదలు, అనాథలు, రోగుల సేవకు అంకితం చేసిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే స్ఫూర్తితో సమాజంలోని అట్టడుగు వర్గాల కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.1950లో కేవలం 13 మంది సభ్యులతో 'మిషనరీస్ ఆఫ్ చారిటీ'ని స్థాపించి, ఆ సంస్థను ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన మదర్ థెరిసా సేవా ప్రస్థానం అనన్యసామాన్యమని అన్నారు. మరణశయ్యపై ఉన్న నిరుపేదలు, అనాథలకు అండగా నిలిచేందుకు కోల్‌కతాలోని కాళీఘాట్‌లో ఆమె ఏర్పాటు చేసిన 'నిర్మల్ హృదయ్', అనాథ పిల్లల కోసం ఏర్పాటు చేసిన 'శిశు భవన్' వంటి సంస్థలు మానవత్వానికి ప్రతీకలుగా నిలిచాయని గుర్తుచేశారు.అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ.. సమాజంలో మానవసేవే మాధవసేవగా భావించి వివిధ రంగాల్లో అంకితభావంతో పనిచేస్తున్న వారిని ప్రోత్సహించేందుకు 'సేవారత్న' పురస్కారాలను అందిస్తున్నామని తెలిపారు. మదర్ థెరిసా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె స్థాపించిన సంస్థల ద్వారా దయ, కరుణ, సేవాభావం నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని స్వాతి హైస్కూల్ ప్రిన్సిపాల్ చంద్రిక అన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన లిఎం. అరుణ, ఎం. వెంకటరావు, డాక్టర్ కె. అరుణశ్రీ, డాక్టర్ రాజ్ కుమార్ లట్టుపల్లి (జాయ్ ఫౌండేషన్), జి.ఎస్.డి. గుప్తా (షిరిడీ సాయిబాబా అసోసియేషన్, రిటైర్డ్ బీహెచ్ఈఎల్ ఏజీఎం)లిలకు అతిథుల చేతుల మీదుగా 'సేవారత్న' పురస్కారాలను ప్రదానం చేశారు. దుశ్శాలువ, జ్ఞాపిక, పగిడి, తాంబూలంతో వారిని ఘనంగా సత్కరించారు. పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ తమ సేవలకు గుర్తింపుగా పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ప్రోత్సాహంతో మరింత మందికి స్ఫూర్తినిచ్చేలా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్వాతి హైస్కూల్ ప్రిన్సిపాల్ చంద్రిక, కొత్తపల్లి కోటేశ్వరరావు, డాక్టర్ రామన్న, డి.వి.కె.రావు, సుబ్బారావు, వాణీ సాంబ శివ రావు, విష్ణు ప్రసాద్, పాలం శీను, శివరాం రెడ్డి, బాలన్న, డాక్టర్ సాంబశివరావు, తెలుగు శాంతి కుమార్, డాక్టర్ లతా గుప్త, సత్యనారాయణతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి: సీపీఎం

**– కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి**



**ఆదాబ్ సైబరాబాద్, బాచుపల్లి :** ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ఠపరచడంతో పాటు కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 30న నిర్వహించనున్న జిల్లా విద్యా సదస్సును జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ప్రగతినగర్‌లోని పుచ్చలపల్లి లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్‌లో ఆగస్టు 30న ఉదయం 10.30 గంటలకు జిల్లా విద్యా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. 'విద్య ప్రజల హక్కు--ప్రభుత్వాల బాధ్యత' అనే నినాదంతో సీపీఎం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరగనుంది.సదస్సు ప్రచారంలో భాగంగా ప్రగతిన గర్‌లోని సుందరయ్య భవన్‌లో సీపీఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం బాచుపల్లి మండల కార్యదర్శి బి. వెంకట రామయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరుస్తూ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు ప్రోత్సాహం ఇస్తున్నాయని ఆరోపించారు.విద్యా కార్పొరేటీకరణ కారణంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా పెరిగిందని, దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు నాణ్యమైన విద్యకు దూరమవ ుతున్నాయని అన్నారు. ఆర్థిక స్థోమత ఆధారంగా విద్యను పొందే పరిస్థితులు ఏర్పడటంతో విద్యలో అసమానతలు పెరుగుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కొఠారి కమిషన్ (1966) నుంచి నూతన విద్యా విధానం--2020 వరకు విద్యారంగంపై ప్రభుత్వ వ్యయాన్ని జీడీపీలో కనీసం 6 శాతానికి పెంచాలని పలు కమిటీలు, విధానాలు సూచించినప్పటికీ ఆ లక్ష్యం నెరవేరలేదని నాయకులు పేర్కొన్నారు. 2022--23లో కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి జీడీపీలో కేవలం 1.09 శాతం మాత్రమే కేటాయించిందని తెలిపారు. రాష్ట్రాలు తమ బడ్జెట్‌లో 30 శాతం వరకు విద్యకు కేటాయించాలని సిఫార్సులు ఉన్న ప్పటికీ, 2025--26లో రాష్ట్రాల సగటు విద్యా కేటాయింపు 14.5 శాతంగా ఉందని, తెలంగాణలో 2026--27లో 9.8 శాతం మాత్రమే కేటాయించారని వివరించారు.ప్రజలందరికీ ఉ చితంగా నాణ్యమైన విద్య అందించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు సమగ్ర ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అడ్డుకోవాలని కోరారు. ఆగస్టు 30న జరిగే జిల్లా విద్యా సదస్సుకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యావేత్తలు, తల్లిదండ్రుల సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఎం నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం బాచుపల్లి మండల కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వరరావు, కృష్ణయ్యతో పాటు నాయకులు అక్బర్ అలీ ఖాన్, బాల పీర్, శంకర్రావు, వెంకటేశ్వరరావు, భాస్కర్, పాషా, రామకృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలో మృత్యుంజయుడైన కార్తికేయుడు





**– కుటుంబం కళ్లముందే జలసమాధి..**
**– 40 నిమిషాల పాటు గోదావరితో పోరాడి ప్రాణాలతో బయటపడిన పదేళ్ల బాలుడు**

**ఆదాబ్ సైబరాబాద్, రావులపాలెం:** గోదావరి ఉ ధృత ప్రవాహంలో కుటుంబ సభ్యులు కళ్ల ముందే కొట్టుకుపోతుంటే.. పదేళ్ల బాలుడు ప్రాణాల కోసం మాత్రమే కాదు.. తన తల్లిని కాపాడేందుకు కూడా మృత్యువుతో పోరాడాడు. సుమారు 40 నిమిషాల పాటు గోదావరిలో ఈదుతూ, సహాయం కోసం ఆర్తనాదాలు చేస్తూ చివరకు ఒడ్డుకు చేరిన ఆ బాలుడి ధైర్యం ఇప్పుడు అందరినీ కదిలిస్తోంది.ఆగస్టు 16న రాజమహేంద్రవరం రోడ్డు కం రైల్వే బ్రిడ్జి వద్ద చోటుచేసుకున్న ఈ విషాద ఘటనలో పంచాయతీరాజ్ శాఖలో ఏఈగా పనిచేస్తున్న నూక రాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య, మనవడు కార్తికేయ కుటుంబ విషాదానికి గురయ్యారు. పదవీ విరమణకు మరో రెండు నెలలు మాత్రమే ఉండగా నూకరాజు కుటుం బం తీవ్ర విషాదంలో చిక్కుకుంది.
కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులతో తీవ్ర మనస్తాపానికి గురైన నూకరాజు తన భార్య, కుమార్తె, మనవడితో కలిసి గోదావరి బ్రిడ్జి వద్దకు వెళ్లినట్లు వివరాలు చెబుతున్నాయి. అక్కడ నూకరాజు గోదావరిలో దూకగా, అనంతరం ఆయన భార్య కూడా నదిలోకి దూకారు. తల్లి కూడా తనను వెంట తీసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో కార్తికేయ గోదావరిలోకి దూకాడు.

**– తల్లిని కాపాడేందుకు బాలుడి పోరాటం**
గోదావరి ప్రవాహంలో కొట్టుకుపోతున్న సమయంలో కార్తికేయ తన తల్లి చేయిని గట్టిగా పట్టుకున్నాడు. ఆమెను ఒడ్డుకు చేర్చేందుకు ప్రయత్నిస్తూ ఈదుతూ సహాయం కోసం కేకలు వేశాడు. అయితే ప్రవాహం తీవ్రంగా ఉం డటంతో తల్లి తన చేయిని కుమారుడి చేతుల నుంచి విడిపించుకుని గోదావరిలో కొట్టుకు పోయింది.తల్లి కళ్లముందే ప్రవాహంలో కలిసిపోవడంతో బాలుడు తీవ్ర విషాదానికి గురయ్యాడు. అయినప్పటికీ తన ప్రాణాలను కాపాడుకునేందుకు ధైర్యంగా ఈదుతూ ముందుకు సాగాడు. కాళ్లకు గాయాలైనా, శరీరం సహకరించకపోయినా సుమారు 40 నిమిషాల పాటు గోదావరితో పోరాడినట్లు బాలుడు తెలిపాడు.చివరకు సహాయం కోసం గట్టిగా కేకలు వేయడంతో ఇద్దరు వ్యక్తులు అతడి వద్దకు చేరుకుని చేతులు పట్టుకుని ఒడ్డుకు తీసుకొచ్చారు. దీంతో కార్తికేయ ప్రాణాలతో బయటపడ్డాడు.

**– "అమ్మను బతికించాలని చూశా.. కానీ"**
తనను పరామర్శించేందుకు వచ్చిన వారితో కార్తికేయ ఆ రోజు జరిగిన ఘటనను వివరించాడు. "నేను 40 నిమిషాలకు పైగా ఈదుకుంటూ బయటకు వచ్చాను. కాళ్లకు బాగా దెబ్బలు తగిలాయి. ఇక ఈదలేకపోతున్న సమయంలో హెల్ప్.. హెల్ప్ అంటూ అరిచాను. చివరకు ఇద్దరు వ్యక్తులు నా చేతులు పట్టుకుని ఒడ్డుకు చేర్చారు" అని చెప్పాడు.
మీడియాలో తాను గోదావరిలో 20 నిమిషాల పాటు ఈదినట్లు వచ్చిన వార్తలపై కూడా బాలుడు స్పందించినట్లు తెలుస్తోంది. తనకు గుర్తున్న విషయాలను స్పష్టంగా వివరించిన అతడి మాటలు అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేశాయి."అమ్మను బతికించాలని చూశా.. కానీ.." అంటూ బాలుడు మౌనంగా శూన్యంలోకి చూస్తూ చెప్పిన మాటలు విన్నవారిని కలచివేశాయి.

**– గాయాలతోనూ ధైర్యంగా ముందుకు**
గోదావరి నుంచి బయటపడిన తర్వాత కార్తికేయ శరీరమంతా గాయాలతో బాధపడుతున్నాడు. నడుము, కాళ్లకు తీవ్రంగా నొప్పి ఉందని చెప్పిన బాలుడు.. కుటుంబ సభ్యులను కోల్పోయిన విషాదాన్ని గుండెల్లో దాచుకుని ధైర్యంగా ముందుకు సాగుతున్నాడు.
తన కుటుంబానికి జరిగిన అన్యాయానికి సంబంధించిన వాస్తవాలు వెలుగులోకి రావాలని, న్యాయం జరగాలని కోరుకుం టున్నట్లు అతడు చెబుతున్నాడు. కుటుంబ సభ్యులందరినీ కోల్పోయినా మొక్కవోని ధైర్యంతో నిలబడిన కార్తికేయ కథ ఇప్పుడు పలువురిని కదిలిస్తోంది.

**– మృత్యువును జయించిన బాలుడు**
గోదావరి ప్రవాహం నుంచి ప్రాణాలతో బయటపడిన కార్తికేయుడి తెగువను పలువురు ప్రశంసిస్తున్నారు. కుటుంబాన్ని కోల్పోయిన విషాదం ఒకవైపు.. తన ప్రాణాలను కాపాడుకునేందుకు చేసిన పోరాటం మరోవైపు.. పదేళ్ల బాలుడి మనసుపై చెరగని ముద్ర వేసింది.
కుటుంబ సభ్యుల మరణానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ప్రస్తుతం కార్తికేయ తన కుటుంబానికి న్యాయం జరగాలని ఆశిస్తూ ముందుకు సాగుతున్నాడు.
"స్వామీ.. నీవే శరణం" అంటూ అతడిని పరామర్శించిన వారు ఆ బాలుడికి ధైర్యం చెబుతున్నారు. కుటుంబాన్ని కోల్పోయిన కార్తికేయకు భవిష్యత్తులో అవసరమైన సహా యం, సంరక్షణ అందించాల్సిన బాధ్యత సమా జంపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి: సీఎస్

**– నీటి ఎద్దడి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశం**
**– ఈ నెల 30న నీట్--పీజీ పరీక్ష.. పరీక్ష కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు**
**– 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు**



**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** రాష్ట్రంలో నెలకొన్న సీజనల్ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వర్షాభావ పరిస్థితులు, ఈ నెల 30న నిర్వహించనున్న నీట్--పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక రంగ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో పలు అంశాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

**– ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తత**
ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులను పంట మార్పిడి, పంటల వైవిధ్యీకరణపై మరింత చైతన్యపరచాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటి అవసరం ఉన్న పంటల సాగును ప్రోత్సహించాలన్నారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వాతావరణ పరిస్థితులపై నిరంతరం నిఘా ఉంచి అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

**– నీట్--పీజీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు**
ఈ నెల 30న జరగనున్న నీట్--పీజీ ప్రవేశ పరీక్షను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, రవాణా, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.హైదరాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 30 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఆయా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయా లని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**– పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు**
తెలంగాణ పర్యాటక 2047 విధానంలో భాగంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సీఎస్ సూచించారు. ప్రతి జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను గుర్తించి అక్కడ మౌలిక సదుపాయాలు, రహదారి అనుసంధానం, పరిశుభ్రత, పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచాలని కలెక్టర్లను ఆదేశించారు.
జిల్లాల ప్రత్యేకతలు, చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు సీఎస్ తెలిపారు. ఆయా ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి తెలంగాణ పర్యాటక రంగాన్ని పురోగతి పథంలో నడిపేందుకు కలెక్టర్లు ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు.
తెలంగాణ బ్రాండ్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేందుకు పర్యాటక 2047 ప్రణాళికలు దోహదపడతాయని సీఎస్ పేర్కొన్నారు. ఆధ్యాత్మిక, వారసత్వ, పర్యావరణ, హస్తకళల పర్యాటక రంగాలను విస్తరించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

**– ఉన్నతాధికారుల పాల్గొనడం**
వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణిప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పోలీస్ శాఖ డీజీ మహేశ్ భగవత్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో సారనాథ్

**ఆదాబ్ సైబరాబాద్, వారణాసి:** ప్రాచీన బౌద్ధ క్షేత్రమైన సారనాథ్‌కు అరుదైన గుర్తింపు లభించింది. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో జరిగిన 48వ ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశంలో సారనాథ్‌ను యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చారు. దీంతో భారత్‌లోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల సంఖ్య 45కు చేరింది.

**– బుద్ధుడి తొలి ధర్మబోధ చేసిన పవిత్ర స్థలం**
ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి సమీపంలో ఉన్న సారనాథ్ బౌద్ధులకు అత్యంత పవిత్రమైన ప్రదేశాల్లో ఒకటి. గౌతమ బుద్ధుడి జీవితంతో ముడిపడిన నాలుగు ప్రధాన బౌద్ధ తీర్థక్షేత్రాల్లో ఇది ఒకటిగా గుర్తింపు పొందింది. క్రీస్తుపూర్వం ఆరో శతాబ్దంలో గౌతమ బుద్ధుడు ఇక్కడే తన తొలి ధర్మబోధను చేశారు. దీనినే 'ధర్మచక్ర ప్రవర్తన'గా పేర్కొంటారు. బుద్ధుడి తొలి బోధనతో బౌద్ధ సంఘం ఏర్పాటుకు, అష్టాంగ మార్గ సిద్ధాంతాల ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు చరిత్ర చెబుతోంది.

**– ప్రధాన చారిత్రక కట్టడాలు**
యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన సారనాథ్ ప్రాంతంలో చౌఖండి స్తూపం, ధమేక్ స్తూపం, ధర్మరాజిక స్తూపం, మూలగంధ కుటి విహారం, అశోక స్తంభం తదితర ముఖ్యమైన పురావస్తు అవశేషాలు ఉన్నాయి.
సారనాథ్‌కు యునెస్కో గుర్తింపు ఇవ్వడంలో రెండు ప్రధాన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకున్నారు. బౌద్ధుల నాలుగు ప్రధాన తీర్థక్షేత్రాల్లో ఒకటిగా సారనాథ్‌కు ఉన్న నిరంతర ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని ఒక ప్రమాణం గుర్తించింది. గౌతమ బుద్ధుడి జీవితంలోని కీలక ఘట్టాలతో, ముఖ్యంగా ఆయన తొలి ధర్మబోధతో సారనాథ్‌కు ఉన్న ప్రత్యక్ష అనుబంధాన్ని మరో ప్రమాణం గుర్తించింది.



**– 1998లో తాత్కాలిక జాబితాలోకి**
సారనాథ్‌ను 1998లో భారత్ యునెస్కో తాత్కాలిక ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చింది. 2025 జనవరిలో ప్రపంచ వారసత్వ కమిటీకి నామినేషన్ సమర్పించారు. అనంతరం సుమారు 18 నెలల పాటు సాంకేతిక సమావేశాలు, నిపుణుల పరిశీలనలు, అంతర్జాతీయ స్మారకాలు--ప్రదేశాల మండలి మూల్యాంకన ప్రక్రియ కొనసాగింది. చివరకు 2026లో జరిగిన ప్రపంచ వారసత్వ కమిటీ 48వ సమావేశంలో సారనాథ్‌కు ప్రపంచ వారసత్వ హోదా లభించింది.

**– భారత్‌లో 45 ప్రపంచ వారసత్వ ప్రదేశాలు**
సారనాథ్ చేరికతో భారత్‌లో యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల సంఖ్య 45కు పెరిగింది. ఇందులో 37 సాంస్కృతిక, 7 సహజ, ఒక మిశ్రమ వారసత్వ ప్రదేశం ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారత్ ఆరో స్థానంలో, ఆసియా--పసిఫిక్ ప్రాంతంలో రెండో స్థానంలో ఉన్నట్లు సమాచారం. భారత్ తాత్కాలిక ప్రపంచ వారసత్వ జాబితాలో ప్రస్తుతం 69 ప్రదేశాలు ఉన్నాయి.

**– సాంస్కృతిక దౌత్యానికి మరింత బలం**
సారనాథ్‌కు ప్రపంచ వారసత్వ గుర్తింపు లభించడం వల్ల బౌద్ధ వారసత్వంతో భారత్‌కు ఉన్న అనుబంధం మరింత బలపడనుంది. బౌద్ధ దేశాలతో సాంస్కృతిక, నాగరికత సంబంధాలను మరింత విస్తరించేందుకు ఇది దోహదపడనుంది. నాలుగు ప్రధాన బౌద్ధ తీర్థక్షేత్రాల్లో లుంబినీ, బోధ్‌గయ, సారనాథ్ ఇప్పటికే ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన ప్రాంతాలుగా నిలిచాయి. వారసత్వ పరిరక్షణతో పాటు పర్యావరణహిత, సుస్థిర పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు కూడా ఈ గుర్తింపు ఉపయోగపడనుంది.

**– వారసత్వ పరిరక్షణకు పలు చర్యలు**
భారత్‌లో వారసత్వ సంపద పరిరక్షణకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. 'అడాప్ట్ ఎ హెరిటేజ్ 2.0' కార్యక్రమం కింద 2026 మార్చి నాటికి 30 అవగాహన ఒప్పందాలు కుదిరాయి. 2024--25 ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యక్రమం కింద దత్తత తీసుకున్న స్మారకాలను 1.359 కోట్ల మంది సందర్శించారు.అలాగే 'జ్ఞాన్ భారత్ మిషన్' ద్వారా దేశంలోని ప్రాచీన మాన్యుస్క్రిప్టుల పరిరక్షణ, డిజిటలీకరణకు చర్యలు చేపడుతున్నారు. జాతీయ మాన్యుస్క్రిప్ట్ సర్వేలో 1.19 కోట్లకు పైగా మాన్యుస్క్రిప్టుల వివరాలు నమోదయ్యాయి. జాతీయ స్మారకాలు, పురావస్తు సంపద మిషన్ కింద 2026 మార్చి నాటికి 1.84 లక్షల స్మారకాలు, 17.20 లక్షల పురావస్తు వస్తువులను నమోదు చేశారు.

**– భారత్ నాగరికతా వారసత్వానికి ప్రతీక**
సారనాథ్‌కు యునెస్కో గుర్తింపు భారతదేశ వారసత్వ పరిరక్షణ, సాంస్కృతిక దౌత్యం, సుస్థిర పర్యాటకానికి కొత్త ఊపునిచ్చే అవకాశం ఉంది. బౌద్ధ నాగరికతతో భారత్‌కు ఉన్న చారిత్రక అనుబంధాన్ని ప్రపంచానికి మరింత బలంగా చాటిచెప్పడంతో పాటు, దేశ సాంస్కృతిక ప్రభావాన్ని మరింత విస్తరించేందుకు ఈ గుర్తింపు దోహదపడనుంది.

# మిలాద్ నబీ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సైబరాబాద్ సీపీ



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** మిలాద్ నబీ సందర్భంగా నిర్వహించనున్న ఊరేగింపును దృష్టిలో ఉంచుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ జగద్గిరిగుట్ట, సూరారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఊరేగింపు మార్గాన్ని పరిశీలించారు. ఊరేగింపు సాగే మార్గంలోని రహదారులు, ట్రాఫిక్ పరిస్థితులు, భద్రతాపరమైన అంశాలను పరిశీలించి, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు..అనంతరం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ.. పోలీసు అధికారులతో సమావేశమై మిలాద్ నబీ సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమీక్షించారు. ఊరేగింపు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తదుపరి కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని సీసీఎస్, ఎస్ఓటీ కార్యాలయాలను సీపీ సందర్శించి ఆయా విభాగాల పనితీరు, భద్రతా అంశాలు, పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన కేసులు, ఇతర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.
అనంతరం గాజులరామారం ప్రాంతంలో సైబరాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు పనులను సీపీ పరిశీలించారు. పెట్రోల్ బంకు ఏర్పాటుకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితి, మౌలిక వసతులు, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.
అదేవిధంగా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో సైబరాబాద్ పోలీస్ కార్ హెడ్‌క్వార్టర్స్ కోసం ప్రభుత్వం నూతనంగా కేటాయించిన స్థలాన్ని సీపీ పరిశీలించారు. అక్కడి పరిస్థితులను, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులతో చర్చించారు.
ఈ పర్యటనలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, కుత్బుల్లాపూర్ అదనపు డీసీపీ పురుషోత్తం, ఏసీపీ పబాల గంగిరెడ్డితో పాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# జీరో క్యాలరీలు అని చెప్పి కృత్రిమ స్వీటెనర్లను అధికంగా ఉపయోగిస్తున్నారా..

కృత్రిమ స్వీటెనర్లను చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా చాలామంది భావిస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గాలని కోరుకునేవారు, మధుమేహం లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునేవారు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే వీటిని దీర్ఘకాలం తీసుకోవడం వల్ల కలిగే ప్రభావాలపై తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం కొన్ని కీలక విషయాలను వెల్లడించింది. కృత్రిమ స్వీటెనర్ల వినియోగం టైప్–2 మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యల ముప్పుతో సంబంధం కలిగి ఉంటుందని పరిశోధన సూచించింది. ఫ్రాంటియర్స్ ఆఫ్ న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ మెటా–విశ్లేషణలో అమెరికా, యూరప్, జపాన్‌కు చెందిన సుమారు 7.2 లక్షల మంది పెద్దల సమాచారాన్ని పరిశీలించారు. ఇందులో ఆరు వేర్వేరు అధ్యయనాల నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. ముఖ్యంగా కృత్రిమ స్వీటెనర్లను పదేళ్లకు పైగా తీసుకున్నవారిలో టైప్–2 మధుమేహం వచ్చే ప్రమాదం



31 శాతం అధికంగా ఉన్నట్లు అధ్యయనం గుర్తించింది.ఎలాంటి ప్రభావం పడుతుంది..కృత్రిమ స్వీటెనర్లను తక్కువ క్యాలరీలు కలిగిన చక్కెర ప్రత్యామ్నాయాలుగా ఉపయోగిస్తారు. ఇవి డైట్ డ్రింక్స్, షుగర్–ఫ్రీ పానీయాలు, ప్రాసెస్డ్ ఫుడ్స్, కొన్ని పాల ఉత్పత్తుల్లో కూడా ఉంటాయి. అందువల్ల తాము తీసుకునే ఆహారంలో కృత్రిమ స్వీటెనర్లు ఉన్నాయా లేదా తెలుసుకోవడానికి ఉత్పత్తుల లేబుళ్లను పరిశీలించడం అవసరం. మధుమేహం లేదా రక్తంలో చక్కెర స్థాయిలకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు చక్కెర వినియోగాన్ని తగ్గించేందుకు కృత్రిమ స్వీటెనర్లను ఎంచుకుంటారు. అయితే వీటిని ఎక్కువకాలం తీసుకోవడం వల్ల శరీరంలోని జీవక్రియపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై మరింత క్లినికల్ పరిశోధన అవసరమని నిపుణులు చెబుతున్నారు. కృత్రిమ స్వీటెనర్ల అధిక వినియోగం పేగుల్లోని సూక్ష్మజీవుల సమతుల్యతను ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. గట్ మైక్రోబయోమ్‌లో మార్పులు చోటుచేసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. శరీరంలోని సాధారణ జీవక్రియ ప్రక్రియలకు కూడా అంతరాయం కలిగే అవకాశం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.పేగుల్లోని బ్యాక్టీరియాపై. .పేగల్లోని మంచి బ్యాక్టీరియా వైవిధ్యం తగ్గడం వల్ల శరీరంలో స్వల్పస్థాయి వాపు లేదా ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది.

# విద్యార్థుల భద్రతే ముఖ్యం.. ఫేక్ ఫైర్ ఎన్‌వోసీలపై కఠిన చర్యలు

**- కళాశాలల యాజమాన్యాలతో హైడ్రా, ఇంటర్ బోర్డు సంయుక్త సమావేశం**

**- ఫైర్ ఎన్‌వోసీ పునరుద్ధరణ రెండేళ్లకోసారి.. ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు**

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కళాశాలల యాజమాన్యాలకు హైడ్రా, ఇంటర్మీడియట్ బోర్డు సూచించాయి. అనుకోని పరిస్థితుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది సురక్షితంగా బయటపడేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశాయి. భవనాల్లో మార్పులు, అదనపు భద్రతా ఏర్పాట్లు అవసరమైతే వెంటనే చేపట్టాలని సూచించాయి. ఫేక్ ఫైర్ ఎన్‌వోసీల వ్యవహారంలో హైడ్రా కేసులు నమోదు చేయడం, ఇంటర్ బోర్డు ఆయా కళాశాలలపై చర్యలు తీసుకున్న నేపథ్యంలో కళాశాలల యాజమాన్యాలతో హైడ్రా, ఇంటర్ బోర్డు సంయుక్తంగా సమావేశం నిర్వహించాయి. ఫేక్ ఫైర్ ఎన్‌వోసీల కారణంగా విద్యార్థుల భద్రతను ప్రమాదంలోకి నెట్టవద్దని అధికారులు స్పష్టం చేశారు. అదే సమయంలో కళాశాలల యాజ మాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నకిలీ ఫైర్ ఎన్‌వోసీలను సమర్పించడానికి దారితీసిన కారణాలపై ఆరా తీశారు. అనంతరం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, ఇంటర్ బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ మాట్లాడారు. ఫేక్ ఫైర్ ఎన్‌వోసీల పేరుతో కళాశాలల యాజమాన్యాలను ఇబ్బందులకు గురిచేయడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. కళాశాలల యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు ఫైర్ ఎన్‌వోసీ పునరుద్ధరణను ప్రతి ఏడాది కాకుండా రెండేళ్లకోసారి చేసుకునే వెసులుబాటు కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని హైడ్రా కమిషనర్ తెలిపారు. కళాశాలల్లో రెండో మెట్లదారి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాత భవనాల్లో రెండో మెట్లదారికి అవకాశం లేకపోతే విద్యార్థుల భద్రతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.




**- ఆన్‌లైన్‌లోనే ఫైర్ ఎన్‌వోసీ దరఖాస్తులు**

ఫైర్ ఎన్‌వోసీలు, వాటి పునరుద్ధరణ కోసం హైడ్రా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని ఏవీ రంగనాథ్ సూచించారు. బ్రోకర్లను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఫైర్ ఎన్‌వోసీల జారీ ప్రక్రియను సరళతరం చేశామని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ, అనుమతుల మంజూరు, పాత అనుమతుల పునరుద్ధరణ, సంబంధిత ఫీజుల చెల్లింపులు వంటి ప్రక్రియలను ఆన్‌లైన్‌లోనే నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కళాశాలల యాజమాన్యాలు కూడా ఇదే విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫైర్ ఎన్‌వోసీ కోసం హైడ్రా కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఫేక్ ఫైర్ ఎన్‌వోసీల వ్యవహారంలో సూత్రధారులు, పాత్రధారులు ఎవరనేదానిపై లోతైన దర్యాప్తు కొనసాగుతోందని హైడ్రా కమిషనర్ తెలిపారు. బాధ్యులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇంటర్ కళాశాలల యాజమాన్యాలు తమ వద్ద ఉన్న ఫైర్ ఎన్‌వోసీలు నిజమైనవో, కాదో సరిచూసుకోవాలని సూచించారు. ఫేక్ ఫైర్ ఎన్‌వోసీలు సమర్పించిన కళాశాలలకు విధించిన రూ.8 లక్షల జరిమానా విషయంలో కూడా పునరాలోచన చేస్తామని ఇంటర్ బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ తెలిపారు. విద్యార్థుల భద్రతకు భంగం కలగకుండా నిబంధనలను పాటించడమే తమ ప్రధాన ఉద్దేశమని అధికారులు స్పష్టం చేశారు. అంతకుముందు హైడ్రా అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య ఫైర్ భద్రతా నిబంధనలను వివరించారు. ఇంటర్ బోర్డు సంయుక్త కార్యదర్శి వసుంధర సమావేశ వివరాలను వెల్లడించారు.

# సేవా మూర్తి మదర్ థెరిస్సా

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



**విజయనగరం, ఆగస్టు 26,**
సేవా మూర్తి మదర్ థెరిస్సా గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా మంత్రి క్యాంప్ కార్యాలయం నందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం గాని దేశం వచ్చి కలకత్తా వంటి మహానగరంలో కష్టంలో ఉన్న అనేకమంది అభాగ్యులకు అనేక రకాల సేవలు అందజేసిన మాతృమూర్తి మదర్ థెరిస్సా అన్నారు. కలకత్తాలో మిషన్ ఆఫ్ చారిటీ స్థాపించి నిస్సహాయులు, అనాథలతోపాటు, కుష్టు రోగులకు సైతం సేవలు అందజేసిన గొప్ప మనసున్న మంచి మనిషి, సేవకురాలు మదర్ తెరిసా అన్నారు. మదర్ థెరిస్సానిస్వార్థంగా చేసిన సేవలకు ఇండియాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ, భారతరత్న, నోబెల్ శాంతి బహుమతి వంటి ఎన్నో అవార్డులు పొందడం జరిగిందన్నారు. ఇతరులకు సహాయం చేయడం మదర్ థెరిస్సా నుండి నేర్చుకోవాలనే నానుడి ఏర్పడే అంతలా ఆమె చేసిన సేవలను తెలియపరుస్తుందన్నారు.

# వలసల ప్రభావానికి గుంయ్యే పిల్లలకు సుంక్షిత బాల్యాన్ని కల్పించాలి: ఆయుష్మాన్ ఖురానా

**- జల్నాలో యునిసెఫ్ కార్యక్రమాన్ని సందర్శించిన జాతీయ రాయబారి**

**ఆదాబ్ సైబరాబాద్, మహారాష్ట్ర / న్యూఢిల్లీ :** కాలానుగుణ వలసల ప్రభావానికి గురయ్యే పిల్లల రక్షణకు కుటుంబ, సమాజ ఆధారిత సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయాలని యునిసెఫ్ ఇండియా జాతీయ రాయబారి, ప్రముఖ నటుడు ఆయుష్మాన్ ఖురానా పిలుపునిచ్చారు. మహారాష్ట్రలోని జల్నా జిల్లాలో యునిసెఫ్ మద్దతుతో అమలవుతున్న కుటుంబ, సమాజ ఆధారిత సంరక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి పిల్లలు, కుటుంబాలు, గ్రామస్థులతో ముచ్చటించారు.
చెండై తెప్లీ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ఆయుష్మాన్ ఖురానా ప్రత్యేకంగా సమావేశమై వారితో సరదాగా ముచ్చటించారు. అనంతరం పాఠశాల అనంతర కార్యక్రమంలో పాల్గొని పిల్లలతో ఉత్సాహంగా గడిపారు. యునిసెఫ్ ఇండియా ప్రతినిధి జెస్పర్ మోల్లర్‌తో పాటు యునిసెఫ్ బృందం ఆయన వెంట ఉంది. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

**- వలసలతో పిల్లలకు అనేక సవాళ్లు**

అనేక అణగారిన కుటుంబాలకు ఉపాధి కోసం కాలానుగుణ వలసలు తప్పనిసరి పరిస్థితిగా మారుతున్నాయని యునిసెఫ్ తెలిపింది. కుటుంబాలతో పాటు వలస వెళ్లే లేదా కుటుంబ సభ్యులు వలస వెళ్లడంతో గ్రామాల్లోనే మిగిలిపోయే పిల్లలు బాలకార్మికత్వం, బాల్యవివాహాలు, విద్యకు అంతరాయం, నిర్లక్ష్యం, హింస వంటి సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది. తాతలు, ఇతర బంధువుల సంరక్షణలో ఉండే పిల్లలు పాఠశాలకు వెళ్లడం, ఆరోగ్య సేవలు పొందడం కొనసాగించినప్పటికీ, కొందరు భావోద్వేగ ఒత్తిడి, తగిన పర్యవేక్షణ లేకపోవడం, కుటుంబ బాధ్యతలు పెరగడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని వివరించింది.
పిల్లలపై హింస, వేధింపులు, దోపిడీ, నిర్లక్ష్యాన్ని నిరోధించేందుకు భారత ప్రభుత్వంతో కలిసి యునిసెఫ్ బాలల సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తోంది.

**- సమాజం, ప్రభుత్వం కలిసి భద్రతా వలయం**

జల్నాలో జిల్లా యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో అమలవుతున్న కుటుంబ, సమాజ ఆధారిత సంరక్షణ కార్యక్రమం ద్వారా పిల్లలను సురక్షితంగా ఉంచడంతో పాటు



పాఠశాలలో కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్య, వైద్యం, పోషకాహారం, మానసిక సామాజిక సహాయం వంటి సేవలకు పిల్లలను అనుసంధానిస్తున్నారు. తద్వారా బాలకార్మికత్వం, బాల్యవివాహాల ప్రమాదాన్ని తగ్గించేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఖురానా మాట్లాడుతూ.. ఉపాధి కోసం కాలానుగుణంగా వలస వెళ్లడం అనేక కుటుంబాలకు ఇష్టం లేకపోయినా తప్పనిసరి పరిస్థితిగా మారుతోందన్నారు. తమ పరిస్థితుల కారణంగా ఏ చిన్నారి తన బాల్యాన్ని కోల్పోకూడదని పేర్కొన్నారు. జల్నాలో వలసల ప్రభావానికి గురవుతున్న పిల్లలను రక్షించేందుకు గ్రామస్థులు ఒక్కటై పనిచేస్తున్న తీరు తనను ఆకట్టుకుందని తెలిపారు.
కుటుంబ ఆధారిత సంరక్షణ కేవలం పిల్లలకు సురక్షితమైన నివాసాన్ని కల్పించడం మాత్రమే కాదని, వారి బంధాలను కాపాడటం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, మెరుగైన భవిష్యత్తుపై ఆశలు కల్పించడం కూడా దాని లక్ష్యమని అన్నారు.

**- బాలమిత్రల పాత్ర కీలకం**

యువ సామాజిక కార్యకర్తలు, బాలమిత్రలతోనూ ఆయుష్మాన్ ఖురానా సమావేశమయ్యారు. యువ వాలంటీర్‌గా గ్రామస్థుల విశ్వాసాన్ని పొందడంతో పాటు సర్పంచ్‌గా ఎన్నికైన శంకర్ అసారం గురించి తెలుసుకున్నారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బాలమిత్ర ప్రతీక్షతో మాట్లాడి వలసలు కౌమార బాలికలపై చూపుతున్న ప్రభావాన్ని తెలుసుకున్నారు. బాలమిత్రలు పిల్లలు, సమాజంలో విశ్వసనీయమైన వ్యక్తులుగా ఉంటూ బాలల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం పనిచేస్తున్నారని యునిసెఫ్ తెలిపింది. పిల్లలు చదువును కొనసాగించేలా చేయడంతో పాటు బాలకార్మికత్వం, బాల్యవివాహాలను నిరోధించడంలో వీరి పాత్ర కీలకమని పేర్కొంది.

**- బాలల రక్షణ చట్టాలు ప్రతి చిన్నారికి చేరాలి**

భారత్‌లో పిల్లల రక్షణకు బలమైన చట్టాలు ఉన్నాయని, బాల న్యాయ చట్టం అమల్లోకి వచ్చి ఈ ఏడాదికి పదేళ్లు పూర్తవుతున్నాయని ఆయుష్మాన్ ఖురానా తెలిపారు. చట్టాలు, రక్షణ చర్యలు ప్రతి చిన్నారి, ప్రతి కుటుంబానికి చేరేలా చూడటం ఇప్పుడు ముఖ్యమని అన్నారు. ముఖ్యంగా కాలా నుగుణ వలసల సమస్యలను ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వ రక్షణ వ్యవస్థలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.

**- వలసల చక్రం నుంచి బయటపడుతున్న బాలిక**

జల్నా పర్యటనలో 18 ఏళ్ల శిల్పను ఆయుష్మాన్ ఖురానా కలిశారు. గతంలో ఆమె కుటుంబంతో కలిసి వలస వెళ్లేది. ప్రస్తుతం ఆమె విద్యను పూర్తి చేసి వృత్తి విద్యా కోర్సులో చేరింది. ఇది తరతరాలుగా కొనసాగుతున్న కాలానుగుణ వలసల చక్రం నుంచి బయటపడేందుకు ఆమెకు దోహదపడుతుందని ఆయుష్మాన్ ఖురానా ఆశాభావం వ్యక్తం చేశారు. బాలికలు విద్యావంతులు, ఆరోగ్యంగా, సురక్షితంగా ఎదిగితే వారి కలలను సాకారం చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

**-ప్రతి చిన్నారికి సురక్షితమైన కుటుంబ వాతావరణం అవసరం**

కాలానుగుణ ఉపాధి కోసం తండ్రి వలస వెళ్లిన కుటుంబంలో ఇద్దరు చిన్నారులకు బంధువులు అందిస్తున్న సంరక్షణను కూడా ఆయుష్మాన్ ఖురానా పరిశీలించారు. బాలమిత్రలు, గ్రామస్థుల సహకారంతో ఆ పిల్లలు పాఠశాలకు వెళ్తూ పోషకాహారం, టీకాలు వంటి సేవలను పొందుతున్నారని తెలుసుకున్నారు. ప్రతి చిన్నారి సురక్షితమైన, ప్రేమతో కూడిన, పోషక వాతావరణంలో కుటుంబంతో కలిసి ఎదగాల్సిన హక్కు కలిగి ఉన్నాడని ఆయుష్మాన్ ఖురానా అన్నారు. పిల్లల రక్షణ కోసం ప్రభుత్వం చట్టాలు, పథకాలు అమలు చేస్తున్న సమయంలో యునిసెఫ్, మహారాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, గ్రామస్థులు కలిసి పనిచేస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. బాలలపై హింసను నివారించవచ్చని యునిసెఫ్ తెలిపింది. బాల న్యాయ చట్టం 2015కు పదేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రమాదాలను ముందుగానే గుర్తించి, కుటుంబాలను అవసరమైన సేవలు, సామాజిక రక్షణ కార్యక్రమాలతో అనుసంధానించేలా క్షేత్రస్థాయి వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది. బాలల భద్రత, సంరక్షణ హక్కు కోసం తన స్వరాన్ని వినిపిస్తున్న ఆయుష్మాన్ ఖురానాకు యునిసెఫ్ కృతజ్ఞతలు తెలిపింది.

# ఇంటింటికి తెలుగుదేశం లో పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**గజపతినగరం, ఆగస్టు 26**
నియోజకవర్గంలోని గంట్యాడ మండలం నరవ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం నరవ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోలమాంబ అమ్మవారి సేవలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**గజపతినగరం ఆగస్టు 26**



నియోజకవర్గంలోని గంట్యాడ మండలం వసంత గ్రామం గ్రామదేవత పోలమాంబ అమ్మవారి సేవలో రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం గ్రామంలో జరుగుతున్న పోలమాంబ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి దాన్యం నైవేద్యం సమర్పించి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు తప్పెటగుళ్ళు వాయిద్యాలతో టపాసులు పేలుస్తూ ఘనస్వాగతం పలికి, ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కోలమాంబ అమ్మవారి ఆశీస్సులు, కృపాకటాక్షములు నియోజకవర్గ ప్రజలపై పుష్కలంగా ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పాశమైలారం లో ఘనంగా త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రతిష్ఠాపన మహోత్సవాలు

**పటాన్‌చెరు , ఆగస్టు 26:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని పాశమైలారం శ్రీశ్రీ శ్రీ త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ మహోత్సవాల్లో భాగంగా బుధవారం మొదటి రోజు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు కొనసాగనున్న ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తొలిరోజు ఉదయం 8 గంటల నుంచి వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహోత్సవాల్లో భాగంగా గురువారం ఆగస్టు 27 ఉదయం 8 గంటల నుండి రెండో రోజు కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఆవాహిత దేవతా పూజలు, మండప పూజలు, వివిధ హోమ కార్యక్రమాలతో పాటు అమ్మవారి ప్రతిష్ఠాపనకు సంబంధించిన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఆగస్టు 28న శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మూడో రోజు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా బ్రాహ్మణోత్తములు నిర్ణయించిన సుముహూర్తము ఉదయం 8 గంటల 13 నిమిషములకు శ్రీ త్రిశక్తి దుర్గాభవాని



దేవి ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుందని ప్రతిష్టాపనకు సంబంధించిన ప్రధాన పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాల్లో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# 'వందేమాతరం'పై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కీలక ప్రకటన



**కర్ణాటక:** కర్ణాటకలో ప్రభుత్వ కార్యక్రమాల్లో 'వందేమాత రం' పూర్తి గేయాన్ని ఆలపించబోమని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ నిర్ణయం మేరకు తొలి రెండు చరణాలు మాత్రమే పాడతామని తెలిపారు. ఈ విషయంలో పార్టీ వైఖరికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు.రెండు చరణాలే పాడతామ న్న సీఎంకాంగ్రెస్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ప్రకటనస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆరు చరణాలు ఆలపించిన వైనంఅది తనకు తెలియకుండా జరిగిందన్న సీఎం డీకేప్ర తి వర్గాన్ని గౌరవించడమే కాంగ్రెస్ సిద్ధాంతమని వ్యాఖ్యస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మొత్తం ఆరు చరణాలు ఆలపించడం పై ప్రశ్నించగా.. తనకు తెలియకుండానే ఆ నిర్ణయం జరిగి ఉండొచ్చని శివకుమార్ అన్నారు. ఇకపై ప్రభుత్వ కార్యక్రమాల్లో మాత్రం గతంలో నిర్ణయించిన విధంగానే తొలి రెండు చరణాలు మాత్రమే పాడతామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల 1937లో తీసుకున్న నిర్ణయాన్ని మరోసారి సమర్థించింది. బహిరంగ, జాతీయ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలు మాత్రమే ఆలపించాలని అప్పట్లో నిర్ణయించినట్లు పేర్కొంది. మొత్తం చరణాలు పాడాలంటూ కొత్త వందేమాతరం బిల్లు రావడం నేపథ్యంలో ఈ అంశంపై కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతోం ది.కాంగ్రెస్ నిర్ణయాన్ని బీజేపీ తప్పుబట్టింది. జాతీయ గేయాన్ని అవమానిస్తున్నారని విమర్శిం చింది. ఓటు బ్యాంకు రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని ఆరోపించింది.ఈ విమర్శలపై శివకుమార్ స్పందించారు. భారత్ భిన్న భాషలు, సంస్కృతులు, ప్రాంతాలతో కూడిన దేశమని అన్నారు. ప్రతి వర్గాన్ని గౌరవించడమే కాంగ్రెస్ సిద్ధాంతమని చెప్పారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు.వందేమాతరం తరువాతి చరణాల్లో దుర్గ, లక్ష్మి, సరస్వతి వంటి హిందూ దేవతల ప్రస్తావన ఉందని కాంగ్రెస్ చెబుతోంది. ఇతర వర్గాలకు అవి అభ్యంతరకరంగా ఉండొచ్చన్న కారణంతో తొలి రెండు చరణాలకే పరిమితం కావాలని నిర్ణయించింది. కర్ణాటకలోనూ ఇదే నిర్ణయం అమలవుతుందని స్పష్టం చేశారు.

# 20 మంది టీఎంసీ ఎంపీలకు లోక్‌సభ సెక్రటేరియేట్ నోటీసులు



**న్యూఢిల్లీ:** తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది రెబల్ ఎంపీలకు లోక్‌సభ సెక్రటేరియేట్ నోటీసులు ఇచ్చింది. ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని కోరింది. ఆగస్టు 25వ తేదీన ఆ నోటీసులు జారీ చేశారు. లోక్‌సభ అనర్హత వేటు రూల్ 6 కింద ఆ నోటీసులు ఇచ్చారు. టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ ఆ ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ జూన్ 18వ తేదీన పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. టీఎంసీకి చెందిన 20 మంది ఎంపీలు త్రిపురకు చెందిన నేషనలిస్టు సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరినట్లు ప్రకటించారు. పార్లమెంట్‌లో ఆ గ్రూపును ఎన్సీపీఐగా ట్రీట్ చేస్తున్నారు. ఎన్డీఏ పార్లమెంటరీ కార్యకలాపా ల్లోనూ వారు పాల్గొన్నారు.అభిషేక్ బెనర్జీ దాఖలు చేసిన అనర్హత పిటీషన్‌పై వాదనలు చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొన్నది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనతో కూడిన ధర్మాసనం కూడా 20 మంది ఎంపీలకు నోటీసులు ఇచ్చింది. నోటీసులు ఇవ్వడం సమస్య కాదు అని, నిర్ణీత సమయంలో కేసును పరిష్కరించాలని కోర్టు పేర్కొన్నది.అభిషేక్ బెనర్జీ పిటీషన్‌లో ఉన్న ఎంపీల్లో కకోలి ఘోష్ బస్తీదార్, సుదీప్ బందోపాధ్యాయ, భౌమిక్, అరూప్ చక్రవర్తి, అధికారి దీపక్ దేవ్, సయ్యాని ఘోష్, బాపి హల్దార్, ఎండీ అబూ తాహిర్ ఖాన్, కలిపాదా సొరెన్ ఖేర్వాల్, అసిత్ కుమార్ మాల్, జూనె మాలియా, మిట్టాలి బాగ్, ఖలీల్నా? రెహ్మాన్, మాలా రాయ్, శర్మిలా సర్కార్, యూసుఫ్ పఠాన్ ఉన్నారు.

# మోదీ వ్యతిరేక ర్యాలీ పెట్టుకోండి.. న్యూయార్క్ మేయర్‌పై అమెరికన్ సింగర్ ఫైర్..




**న్యూ ఢిల్లీ :** న్యూయార్క్‌లో జరగనున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కార్యక్రమంపై ఆ నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. మమ్దానీ వైఖరిపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ తీవ్రంగా స్పందించారు. మమ్దానీ, ఆయనతో ఉన్నవారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె ఆరోపిం చారు మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఆగస్టు 29న జరగనున్న కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మో హన్ భగవత్ ప్రసంగించనున్నారు. అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా రు. అమెరికన్ హిందూ సమాజాన్ని ఒకతాటి పైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంపై న్యూయార్క్ నగర మేయర్ అమెరికా ఇప్పటివరకు బహుళత్వం, లౌకిక విలువలు, ప్రతి ఒక్కరికీ స్థానం ఉన్న దేశంగా ఉందని, ఇలాంటి విలువలకు భిన్నంగా ఒక వర్గాన్ని సమీకరించే ధోరణి పెరగడం తనకు ఆందోళన కలిగిస్తోందని మమ్దానీ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహించనున్న కార్యక్రమాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. యితే ఇది ప్రైవేట్ కార్యక్రమం కావడంతో దాన్ని రద్దు చేసే చట్టపరమైన అధికారం తనకు ఉందో లేదో తెలియదని స్పష్టం చేశారుఆర్ఎస్ఎస్ కార్యక్రమాన్ని వ్యతిరేకించిన మమ్దానీపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ విమర్శలు గుప్పించారు మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారు కావాలంటే డబ్బు సమీకరించి తమ సొంత ర్యాలీ నిర్వహించుకోవాలని సూచించారు. మోదీ వ్యతిరేకతతో మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న కార్యక్రమం తనకు నచ్చిందని, భారత్‌లో మత స్వేచ్ఛపై అర్థవంతమైన చర్చ జరగాలని ఆశిస్తున్నట్లు

# భారత్ 'ధర్మశాల' కాదు- చొరబాట్లను ఉపేక్షించబోం



**న్యూ ఢిల్లీ :** దేశంలో నివసించే హక్కు కేవలం భారత పౌరులకే ఉంటుందని, ఇదేమీ 'ధర్మశాల' కాదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఢిల్లీలో ఇంటెలిజెన్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ సెక్యూరిటీ స్ట్రాటజీస్ సదస్సు- 2026లో ఆయన పాల్గొని మాట్లాడారు. అక్రమంగా చొరబడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతామని, అతి త్వరలోనే దేశాన్ని పూర్తిగా 'చొరబాట్ల రహిత' ప్రాంతంగా మారుస్తామన్నారు. గత ఎనిమిది నెలల కాలంలో దేశంలోని అన్ని భూ సరిహద్దు రాష్ట్రాలను స్వయంగా సందర్శించినట్లు అమిత్ షా ఈ సందర్భంగా గుర్తుచేశారు. సరిహద్దు రక్షణ కోసం నాలుగు అంచెల విధానంతో కూడిన మార్గదర్శకాలను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు.

"ఈ దేశం ఏమాత్రం ధర్మశాల కాదు. ఇక్కడ జీవించే హక్కు కేవలం ఈ దేశ పౌరులకు మాత్రమే ఉంది. అక్రమ చొరబాట్లు దేశ రక్షణకు మాత్రమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా, జనాభా సమతుల్యతను మార్చేస్తున్నాయి. వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. రానున్న 15-20 ఏళ్లలో తలెత్తగల భద్రతా సవాళ్లను ముందే ఊహించి, వాటిని ఎదుర్కొనేందుకు వ్యూహాలు రచించాల్సిన అవసరం ఉంది"
- అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి

దేశంలో నేర విచారణ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు కొత్త నేర చట్టాలు దోహదం చేస్తాయని అమిత్ షా అభిప్రాయపడ్డారు. రానున్న ఒక సంవత్సరంలో కొత్తగా తీసుకువచ్చిన మూడు క్రిమినల్ చట్టాలను 100 శాతం అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ చట్టాల అమలు ద్వారా ఏదైనా క్రిమినల్ కేసుకు సంబంధించి కింది కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు విచారణ ప్రక్రియ కేవలం మూడేళ్లలోపే పూర్తవుతుందని, తద్వారా నేరస్థుల శిక్షా రేటు కనీసం 25 శాతం పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.డ్రగ్స్ రహిత భారత్‌యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిపై హోంమంత్రి తీవ్రంగా స్పందించారు. దేశంలోని రాష్ట్రాల పోలీసు విభాగం 'నార్కోటిక్స్ కంట్రోల్ విజన్ డాక్యుమెంట్ 2026-2029'ను క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ రహిత భారత్‌ను సాకారం చేయడానికి 'త్రీ-డీ(డిటెక్ట్, డిస్రప్ట్, డిస్ట్రాయ్)' విధానాన్ని పటిష్టంగా పాటించాలని పిలుపునిచ్చారు. నేరాలను ముందే అరికట్టడంలో సాంకేతిక పాత్ర కీలమని అమిత్ షా ఉద్ఘాటించారు. యువ పోలీసు అధికారులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో నేరస్థుల మాడ్యూల్స్?ను విశ్లేషించి, భవిష్యత్ సవాళ్లను ముందుగానే పసిగట్టి అడ్డుకోవాలని సూచించారు.2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత భారత్- 2047' లక్ష్యాన్ని సాధించాలంటే, దేశంలో మొట్టమొదటిగా బలమైన అంతర్గత భద్రత అవసరమని అమిత్ షా పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నక్సలిజం, ఉగ్రవాదం, ఈశాన్య రాష్ట్రాల సమస్యలను సకాలంలో గుర్తించి ఉంటే, దేశం దశాబ్దాల పాటు ఆ సమస్యల వల్ల నష్టపోయేది కాదన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం గతంలో దేశ భద్రతను కుదిపేసిన మూడు ప్రధాన హాట్‌స్పాట్‌ల సమస్యలను విజయవంతంగా అంతం చేసిందని, దీనికి రాష్ట్ర పోలీసు బలగాలు, కేంద్ర దళాలు చేసిన కృషే కారణమని ప్రశంసించారు.దేశంలో ఉగ్రవాద మూలాలను పెకిలించడంలో భాగంగా తీవ్రవాద భావజాలంతో ఉన్న పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సంస్థను ఒక్క రాత్రిలో నిషేధించి దాని కేడర్‌ను పూర్తిగా నిర్మూలించడం అనేది కేంద్ర- రాష్ట్రాల సమన్వయానికి నిదర్శనమని అమిత్ షా కొనియాడారు. ఉపా చట్టం కింద సెప్టెంబర్ 2022లో ఈ సంస్థపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఉగ్రవాద నెట్‌వర్క్‌లను పూర్తిగా సమూలంగా నాశనం చేసేందుకు 'ప్రహార్' వ్యూహాన్ని కేవలం పత్రాలకే పరిమితం చేయకుండా దైనందిన ఆచరణలోకి తేవాలని పిలుపునిచ్చారు. సమగ్ర భద్రతా విధానం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిరతలు, ఇంధన వనరుల అభద్రత, సప్లై చైన్ అంతరాయాలు, పెరుగుతున్న తీవ్రవాద ధోరణులు దృష్టిలో ఉంచుకునే భద్రతా విధానాలను రూపొందించాలని ఆయన సూచించారు. ఏ సమస్య అయినా పెద్దది కాకముందే దానిని ఆరంభ దశలోనే గుర్తించి తుదముట్టించే సమర్థవంతమైన వ్యవస్థను నిర్మించాలని పిలుపునిచ్చారు.

# అత్యంత పకడ్బందీగా నీట్ పరీక్షల వ్యవస్థ



**న్యూ ఢిల్లీ :** వైద్య విద్యలో ప్రవేశాలకు నిర్వహించే నీట్ పరీక్షల నిర్వహణ, భద్రతపై సుప్రీంకోర్టు మరోసారి దృష్టి సారించింది. పరీక్షల విధానంలో సంస్కరణలు కాగితాలకే పరిమితం కాకుండా, వాటిని శాశ్వత వ్యవస్థగా అమలు చేయాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. రాధాకృష్ణన్ కమిటీ, నందన్ నీలేకని కమిటీ చేసిన సిఫార్సులను అమలు చేసేందుకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై పూర్తి వివరాలు సమర్పించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ని ఆదేశించింది. మరోవైపు నీట్ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థ అత్యంత పకడ్బందీగా ఉందని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. అంతేకాకుండా నీట్? ప్రశ్నపత్రాలను తీసుకువెళ్లే వాహనంలో జీపీఎస్ ఉందని, ప్రతి చిన్న కదలిక కూడా నమోదవుతుందని పేర్కొంది.పేపర్ లీక నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సంస్కరణలు కొరుతూ దాఖలైన పిటిషన్లపై బుధవారం జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఎఫ్ఏఐఎంఏ) తరపున న్యాయవాది తన్వీ దూబే దాఖలు చేసిన పిటిషన్ కూడా వీటిలో ఉంది. నీట్?లో సంస్కరణలను సంస్థాగతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది. రాధాకృష్ణన్ కమిటీ కూడా ఇదొక వ్యవస్థాగత సమస్య అని సరిగ్గానే గుర్తించిందని వ్యాఖ్యానించింది. పరీక్షల విధానం పత్రాలపై ఎంత పకడ్బందీగా ఉన్నా, ఒక పరీక్ష ముగిసిన తర్వాత మరో ఎగ్జామ్ సమయానికి పరిస్థితులు పూర్తిగా మారిపోతే ప్రయోజం ఉండదని అభిప్రాయపడింది. సంస్కరణలు నిరంతర ప్రక్రియగా కొనసాగాలని స్పష్టం చేసింది 'ప్రశ్నపత్రం నుంచి విద్యార్థి వరకు పటిష్ఠ భద్రత'కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. విచారణ ప్రారంభంలోనే సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా నీట్? ప్రశ్నపత్రం ముద్రణ నుంచి విద్యార్థుల చేతికి చేరే వరకు అనుసరిస్తున్న భద్రతా చర్యలను కోర్టుకు వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వ్యవస్థను ఛేదించడం చాలా కష్టమని, పటిష్ఠమైన భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామని తెలిపారు. ప్రశ్నపత్రం తయారీలోనూ అనేక దశల్లో గోపత్య పాటిస్తున్నట్లు చెప్పారు. చాలా మంది నిపుణులతో క్వశ్చన్ బ్యాంక్‌ను సిద్ధం చేయిస్తున్నామని తెలిపారు. ఏ ప్రశ్న పరీక్షలో వస్తుందో వారికి కూడా తెలియదని వివరించారు. దీంతో ప్రశ్నపత్రం ముందుగానే లీక్ అయ్యే అవకాశాలను తగ్గించేలా వ్యవస్థను రూపొందించినట్లు కేంద్రం తరఫున కోర్టుకు వివరించారు. నీట్ ప్రశ్నపత్రాలను తరలించే వాహానాలకు జీపీఎస్ పరికరాలు అమర్చినట్లు తెలిపారు. వాహనం స్వల్పంగా కదిలినా ఆ వివరాలు రికార్డు అవుతాయని పేర్కొన్నారు. పేపర్ లీక్ నేపథ్యంలో కమిటీనీట్? యూజీ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ ఏడుగురు సభ్యులతో రాధాకృష్ణన్ కమిటీని ఏర్పాటు చేసింది. పరీక్షల నిర్వహణలో సంస్కరణలు, డేటా భద్రతా ప్రోటోకాల్స్‌ను మెరుగుపరచడం, ఎన్?టీఏ నిర్మాణం, పనితీరులో మార్పులు వంటి అంశాలపై ఈ కమిటీ సిఫార్సులు చేసింది. ఇదే సమయంలో నీట్ పరీక్షల్లో మరింత విస్తృతమైన నిర్మాణాత్మక సంస్కరణల కోసం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో కేంద్రం ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది.

# కృతిసనన్ దుస్తుల వివాదం.. కృతికి రాహుల్‌గాంధీ మద్దతు.




**న్యూ ఢిల్లీ :** నటి కృతి సనన్ నటించిన ఓ రాఖీ పండు గ యాడ్ (లో ఆమె ధరించిన దుస్తులపై వివాదం కొనసాగుతో ంది. ఈ వివాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాం ధీ (నటి (, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ పరస్పర విమర్శలు చేసుకోవ డంతో ఇప్పుడు రాజకీయ రంగు పులుముకు ంది. కృతికి రాహుల్‌గాంధీ మద్దతు తెలుపగా.. కంగనా రనౌత్ 'వెయిట్ బ్రో అంటూ కౌంటర్ ఇచ్చింది.వివరాల్లోక వెళ్తే.. ఓ నగల బ్రాండ్ రాఖీ పండుగ కోసం రూపొందించిన యాడ్‌లో కృతి సనన్ నటించారు. అందులో ఆమె ధరించిన ఇండో-వెస్ట్రన్ డ్రెస్ పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ స్పందిస్తూ "రాఖీ కట్టేటప్పుడు బికినీ, లోదుస్తులు ధరించాల్సిన అవసరం ఏముంది..? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగానే అసహ్యంగా ఉంది" అని వ్యాఖ్యానించారు. ఈ విమర్శలపై స్పందించిన కృతి సనన్ "సంస్కృతి, సంప్రదాయాలు గుండెల్లో ఉంటాయి కానీ, దుస్తుల్లో కాదు. మహిళలు ఏం ధరించాలో చెప ్పడం ఎప్పుడు ఆపుతారు..?" అని ప్రశ్నించారు.

# ఇమ్రాన్‌ఖాన్‌ను కలిసిన భార్య, సోదరి.. 9 నెలల తర్వాత తొలిసారి కలిసిన కుటుంబ సభ్యులు

**పాకిస్తాన్** మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఆయన భార్య, సోదరి కలిశారు. తొమ్మిది నెలల తర్వాత ఇమ్రాన్‌ను కుటుంబ సభ్యులు కలిశారు. ఈ ఏడాది తొలిసారి. రావల్పిండిలోని అడియాలా జైలులో ఇమ్రాన్ ఖాన్ ఖైదీగా ఉన్నారు. అయితే, ఆయనను కలిసేందుకు కుటుంబ సభ్యుల్ని ప్రభుత్వం కొన్ని నెలలుగా అనుమతించలేదు. మధ్యలో ఆయన తరఫు లాయర్లు మాత్రమే కలిశారు. దీంతో ఆయన అనారోగ్యంపై చాలావార్తలు ప్రచారంలో ఉన్నాయి.ఈ నేపథ్యంలో ఆయనకు చికిత్స అందించాలని, కుటుంబ సభ్యులు కలిసేందుకు అనుమతివ్వాలని కోరుతూ ఆయన సన్నిహితులు ఇటీవల పాక్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు ఇమ్రాన్‌ఖాన్‌ను వెంటనే జైలు నుంచి ఇస్లామాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది. తగిన చికిత్స అందించాలని సూచించింది. ఇదే సమయంలో వారానికోసారి కుటుంబ సభ్యులు కలిసేందుకు అనుమతించింది. ఇమ్రాన్ సోదరి నోరీన్ నాజి.. బుధవారం ఇమ్రాన్ ఖాన్‌ను కలిశారు. అడియాలాలోని జైలులో కలిసి దాదాపు 15 నిమిషాలపాటు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఇమ్రాన్ ఆరోగ్యంపై ఆరాతీశారు. ఆయనను కోర్టు ఆదేశాల ప్రకారం షిఫా ఆస్పత్రికి తరలించే అంశంపై జైలు అధికారులతో మాట్లాడారు.

# ప్రధాని మోదీ రాజీనామా చేయాలని ఆరేండ్ల బాలుడి డిమాండ్.



**బీహార్:** బీహార్‌లో విద్యార్థుల ఉద్యమం ఉధృతమవు తున్నది. బీపీఎస్సీ 70వ పరీక్షలో అక్రమాలు జరిగాయని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేలాదిమంది విద్యార్థులు రాజధాని పాట్నాలో ఆందోళనకు దిగారు. అయితే బీహార్‌లో నిరసనల్లో ప్రధానమంత్రి పదవికి మోదీ రాజీనామా చేయాలని పోస్టర్ పట్టుకున్నందుకు ఆరేళ్ల బాలుడిని పోలీసులు అక్కడి నుంచి తీసుకెళ్లిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.పరీక్షల్లో అక్రమాలు, నిరుద్యోగంపై విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారు.ఈ క్రమలో ఒకటో తరగతి విద్యార్థి ఆదిత్య కుమార్ తన తల్లితో కలిసి ఆందోళన పోస్టర్‌ను పట్టుకుని మీడియా దృష్టినిఆకర్షించాడు. విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జీని, ప్రభుత్వ వైఫల్యాలను తప్పుబడుతూ బీహార్ సీఎం, పీఎం మోదీ రాజీనామా చేయాలని ఆ చిన్నారి డిమాండ్ చేశాడు. అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు వెంటనే బాలుడిని అక్కడ నుంచి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

కాగా, బీహార్‌లో మరోసారి విద్యార్థులపై లాఠీ విరిగింది. బీపీఎస్సీ 70వ పరీక్షలో అక్రమాలు జరిగాయని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వేలాదిమంది విద్యార్థులు రాజధాని పట్నాలో జరిపిన ఆందోళన వారి ఆవేదనను ప్రతిబింబించింది. సీఎం సామ్రాట్ చౌదరి నివాసానికి ర్యాలీగా వెళ్లేందుకు నిరసనకారులు ప్రయత్నించగా పోలీసులు వారిపై లాఠీచార్జ్ చేయడమే కాక, జల ఫిరంగులు ప్రయోగించారు. ఈ ఘటనల్లో పలువురు విద్యార్థులు గాయపడ్డారు.వందలాది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ ) ఈ ఏడాది మొదట్లో నిర్వహించిన పరీక్షలో పలు అక్రమాలు చోటుచేసుకున్నందున దానిని రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే వచ్చే నెలలో నిర్వహించే టీచర్ రిక్రూట్‌మెంట్‌ను ఒకే విడతలో నిర్వహించాలని కోరుతూ మంగళవారం 'ముఖ్యమంత్రి నివాస ముట్టడి'కి పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ తదితర వామపక్ష సంఘాలతో కలిసి విద్యార్థులు గాంధీ మైదానం నుంచి ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నివాసం వైపు దూసుకొస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో ఇరు వర్గాలు వాగ్వాదానికి దిగాయి.